`

# చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకం



**శ్రద్ధాంజలి ఘటిస్తున్న వీసీ ప్రొ.సూర్యా ధనుంజయ్, చిత్రంలో ప్రొ.జి.మల్లేశం**

**సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే:** నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల అణిచివేతలకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకమని కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం (వీసీ ఐడబ్ల్యూయూ) వీసీ ప్రొ. సూర్యా ధనుంజయ్ పేర్కొన్నారు. శనివారం వర్సిటీ ఆవరణలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలో ఆమె పాల్గొని రిజిస్ట్రార్ ప్రొ. జి. మల్లేశం తదితరులతో కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వర్సిటీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**రెడ్‌హిల్స్:** సింగరేణి భవన్‌లో శనివారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించారు. సింగరేణి (పవర్ ప్రాజెక్టు డివిజన్) జనరల్ మేనేజర్ గురుప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై ఐలమ్మకు నివాళులర్పించారు.

**కార్వాన్:** చాకలి ఐలమ్మ సేవలు చిరస్మరణీయమని కార్వాన్ బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు కొల్లూరి అనిల్‌కుమార్ కొనియాడారు. శారదానగర్ చౌరస్తాలో బీసీ ఐక్యవేదిక, రజక నవయువక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతిని నిర్వహించారు. ● గిర్కపల్లిలోని ఈదమ్మ ఆలయ ప్రాంగణంలో చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు కార్వాన్ రజక అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు, కుస్తీ క్రీడాకారుడు సీమల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విజయనగర్‌కాలనీలో జయంతి వేడుకలు నిర్వహించారు.

**కేశవగిరి:** చాంద్రాయణగుట్ట నర్కిపూల్‌బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ కన్నం సత్యనారాయణ ఐలమ్మకు నివాళులర్పించారు. నల్లవాగు సమీపంలోని ధోబీఘాట్‌లో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద జీహెచ్‌ఎంసీ చార్మినార్, రాజేంద్రనగర్ జోన్ల అధికారులు, కాంగ్రెస్ నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు.

**నారాయణగూడ:** ఎల్‌బీ స్టేడియంలోని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) కార్యాలయంలో ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు.



**కార్వాన్‌లో జాతీయ కుస్తీ క్రీడాకారుడు సీమల అశోక్ తదితరుల నివాళి**

**CHANGE OF NAME**

అపోలో డీఆర్‌డీవో హాస్పిటల్ ఆధ్వర్యంలో 5కె రన్ 29

నవతెలంగాణ

# ఐలమ్మ యూనివర్సిటీ విద్యార్థులకు శుభవార్త

- ఆర్టీసీ బస్సు సర్వీసులు పెంపు !

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరిచే దిశగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ మీదుగా కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వరకు నడిచే బస్సుల ఫ్రీక్వెన్సీని పెంచింది. పెంచిన బస్సు సర్వీసులు ఆదివారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నిర్ణయంతో ముఖ్యంగా ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో నివసిస్తున్న పీజీ విద్యార్థులతో పాటు, వీసీఐడబ్ల్యూయూకు రాకపోకలు సాగించే ఇతర విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి మరింత మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి రానుంది. రోజువారీ ప్రయాణంలో ఇబ్బందులు తగ్గడంతో పాటు విద్యార్థులు విద్యా, ఇతర విశ్వవిద్యాలయ కార్యకలాపాలకు సకాలంలో హాజరయ్యేందుకు ఈ సర్వీసులు దోహదపడనున్నాయి.




వీసీఐడబ్ల్యూయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్య ధనంజయ్ ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, యూనివర్సిటీ రవాణా అవసరాలపై సానుకూలంగా స్పందించి సహకరించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే టీజీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వి. నాగి రెడ్డి గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అంచూరి శ్రీధర్ ఇతర అధికారులు అందించిన సహకారం, సానుకూల స్పందనకు ధన్యవాదాలు తెలిపారు. వీసీఐడబ్ల్యూయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గడ్డం మల్లేశం మాట్లాడుతూ బస్సుల ఫ్రీక్వెన్సీ పెంపుతో విద్యార్థులు, సిబ్బంది రోజువారీ రాకపోకలు మరింత సులభతరం అవుతాయన్నారు. అలాగే ప్రయాణంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గడంతో పాటు విద్యా, ఇతర యూనివర్సిటీ కార్యకలాపాల్లో వారి భాగస్వామ్యానికి ఉపయోగపడుతుందన్నారు. యూనివర్సిటీ పరిపాలన టీజీఎస్ఆర్టీసీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెంచిన బస్సు సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించింది. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్–వీసీఐడబ్ల్యూయూ, కోఠి మధ్య మెరుగైన బస్సు కనెక్టివిటీ విద్యార్థుల సౌకర్యం, భద్రత, సంక్షేమానికి మరింత దోహదపడుతుందని యూనివర్సిటీ ఆశాభావం వ్యక్తం చేసింది.

సాక్షి

# ఓయూ– మహిళా వర్సిటీ ఆర్టీసీ బస్సు సర్వీసులు



ఉస్మానియా యూనివర్సిటీ/ సుల్తాన్‌బజార్: విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరిచే దిశగా ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ మీదుగా వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం (వీసీఐడబ్ల్యూయూ) కోఠి వరకు నడిచే బస్సుల ఫ్రీక్వెన్సీని పెంచింది. ఈ సర్వీసులు ఈ నెల 27 (ఆదివారం) నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నిర్ణయంతో ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ పీజీ విద్యార్థులతో పాటు వీసీఐడబ్ల్యూయూకు రాకపోకలు సాగించే ఇతర విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి మరింత మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి రానుంది. ఈ నిర్ణయంపై మహిళా వర్సిటీ వీసీ ప్రొ.సూర్యధనుంజయ్, రిజిస్ట్రార్ ప్రొ.మల్లేశం హర్షం వ్యక్తం చేశారు.

# చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకం



శ్రద్ధాంజలి ఘటిస్తున్న వీసీ ప్రొ.సూర్యా ధనుంజయ్, చిత్రంలో ప్రొ.జి.మల్లేశం

**సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే:** నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల అణిచివేతలకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకమని కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం (వీసీ ఐడబ్ల్యూయూ) వీసీ ప్రొ. సూర్యా ధనుంజయ్ పేర్కొన్నారు. శనివారం వర్సిటీ ఆవరణలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలో ఆమె పాల్గొని రిజిస్ట్రార్ ప్రొ. జి. మల్లేశం తదితరులతో కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వర్సిటీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**రెడ్‌హిల్స్:** సింగరేణి భవన్‌లో శనివారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించారు. సింగరేణి (పవర్ ప్రాజెక్టు డివిజన్) జనరల్ మేనేజర్ గురుప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై ఐలమ్మకు నివాళులర్పించారు.

**కార్వాన్:** చాకలి ఐలమ్మ సేవలు చిరస్మరణీయమని కార్వాన్ బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు కొల్లూరి అనిల్‌కుమార్ కొనియాడారు. శారదానగర్ చౌరస్తాలో బీసీ ఐక్యవేదిక, రజక నవయువక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతిని నిర్వహించారు. ● గిర్కపల్లిలోని ఈదమ్మ ఆలయ ప్రాంగణంలో చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు కార్వాన్ రజక అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు, కుస్తీ క్రీడాకారుడు సీమల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విజయనగర్‌కాలనీలో జయంతి వేడుకలు నిర్వహించారు.

**కేశవగిరి:** చాంద్రాయణగుట్ట నర్కిపూల్‌బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ కన్నం సత్యనారాయణ ఐలమ్మకు నివాళులర్పించారు. నల్లవాగు సమీపంలోని ధోబీఘాట్‌లో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద జీహెచ్‌ఎంసీ చార్మినార్, రాజేంద్రనగర్ జోన్ల అధికారులు, కాంగ్రెస్ నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు.

**నారాయణగూడ:** ఎల్‌బీ స్టేడియంలోని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) కార్యాలయంలో ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు.



కార్వాన్‌లో జాతీయ కుస్తీ క్రీడాకారుడు సీమల అశోక్ తదితరుల నివాళి

**CHANGE OF NAME**

**అపోలో డీఆర్‌డీవో హాస్పిటల్ ఆధ్వర్యంలో 5కె రన్ 29**

EXPRESS READ

# Boost for bus services between OU & VCIWU

Hyderabad: The TGSRTC has increased the frequency of bus services between Osmania University campus and Veeranari Chakali Ilamma Women's University (VCIWU) in Koti, with the revised schedule coming into effect from Sunday. The additional services are expected to benefit postgraduate students residing on the OU campus, besides students, faculty and staff commuting to VCIWU. The university said the increased frequency would ease daily commuting difficulties and help students and staff reach the campus on time for academic and other activities. VCIWU Vice-Chancellor Prof Surya Dhananjay thanked Transport Minister Ponnam Prabhakar for responding to the university's transport requirements.